**అ**న్ని ఆఫీసుల లాంటిదే ఆ ఆఫీసుకూడా. అందరు గుమాస్తాల లాంటివాడే గుర్నాథం కూడా. అతడో గంతలుకట్టిన గానుగెద్దు.




అసలు ఆ మాటకొస్తే గుమాస్తా జీవితమే గానుగెద్దు జీవితం. ప్రొద్దున లేచింది మొదలు యింట్లో కావలసిన సరుకులు తేవటం. యంత్రంలా గోడమీద దిమ్మరించినట్లు నాలుగు చెంబులు నీళు నెత్తిమీద గుమ్మరించుకోవటం, నాలుగు మెతుకులు—ఉడికినవో, వుడకనివో—కలిగినదానితో కడుపు నింపుకోవటం.

ఆదరా బాదరాగా మాసిపోయిన బట్టల్నే. చినుగులు పట్టిన వాటినే మాగినకంపు కొడుతున్నవాటినే ఒంటికి గంగిరెద్దుకు తగిలించినట్లు తగిలించటం, డొక్కు సైకిలు తీసుకొని ఊపిరాడని ట్రాఫీక్‌లోనుంచి ప్రాణాలుగ్గబట్టుకొని వీలయినంతస్పీడుతో. శక్తికిమించి త్రొక్కి ఆయాసపడిపోయి, ఆఫీసు ఆవరణలో కాలుమోపటం.

అప్పటినుంచి కుర్చీకి అతుక్కుపోయి కదలక మెదలక ఫైళ్ళలో తలదూర్చి. అర్జెంటు, వెరీ అర్జెంటు ఫైళ్ళతో కుస్తీ పట్టటం!

లంచిటైము కాగానే బ్రతుకు జీవుడా అంటూ కట్టెల్లా బిగుసుకుపోయిన కాళ్ళని సాగదీసి బుజ్జగించి కాంటీనుకుపోయి కప్పు కాఫీ నీళ్ళతో కడుపుని మోసపుచ్చి, నిద్రపుచ్చి జిహ్వా చాపల్యాన్ని తీర్చటానికో సిగరెట్టు ముట్టించి నయాపైసా వక్కపలుకు నోట్లో వేసుకొని లంచిటైము ముగించి మళ్ళీ ఫైళ్ళతో కుస్తీకి తలపడటం? ఐదుకొట్టే దాకా చచ్చి చెడీ సున్నమై వ్రాసిన డ్రాఫ్ట్స్ సరిదిద్దుకుంటూ, హెడ్ గుమాస్తా గారి దీవన్లు అందిపుచ్చుకొని నవ్వని ముఖాన అతికించుకొని బ్రతుకును సుడిగుండంలోంచి తప్పిస్తూ దినగండంగా గడిపే గుర్నాథానికి నెత్తిన పిడుగుపడింది.

నిజంగా నెత్తిన పిడుగు పడితే అంతగా విచారించేవాడు కాదేమో! ఎందుకంటే ఆ పిడుగు అతని పిచ్చుకలాంటి ప్రాణాన్నిపిడికిట బిగించి పారిపోయేది. ఇది చిత్ర హింసలపాలు చేసే పిడుగు. నరనరాన్నీ చీల్చి, కండకండనూ పెకలించి, రక్తం చిమ్మించేది.

గుర్నాథం భార్యకు ముద్దుల చెల్లెలుంది. ఆవిడగారి పెళ్ళిట. అర్జంటుగా వెళ్ళాలిట. వెళ్ళటానికి కొంతడబ్బు. పెళ్ళిలో చదివించటానికి మరికొంతడబ్బు. పెళ్ళిలో కట్టుకుందుకు తగినబట్టలు కొనటానికి కొంత డబ్బు. ఇలా అనేక పద్దుల క్రింద పెద్ద మొత్తమే కావలసి వచ్చింది. సన్యాసీ, సన్యాసీరాచుకుంటే బూడిదేకదా రాలేది!

చేసేది లేక లోనుకు అప్లై చేశాడు. అప్లై అయితే చేశాడు. అది అతగాడి చేతిలో పనికదా! గ్రాంటు కావాలి కదా! అదో పెద్ద యజ్ఞం. ఈ కాలంలో యజ్ఞాలెవ్వరూ చెయ్యటం లేదు కానీ బ్రతుకే ఓ పెద్ద యజ్ఞం అయిపోయింది. అందులో దైనందిన అవసరాలకి సరిపడినడబ్బును కూర్చుకోవటం పెద్ద యజ్ఞం. ప్రతి దానికీ ఒక యజ్ఞం యాగం చెయ్యందే అది సమకూరదు కదా చెక్కర పుట్టించటం, బియ్యం కొనగలగటం, బట్టలు కట్టుకోవటం—ఇవన్నీ నిత్యావసరాలే మరి! అయితేనేం! వాటిని సమకూర్చటం—ఓ పెద్ద యజ్ఞం.

*　　*　　*

"అయ్యా గుర్నాథంగారూ, తమని లోను క్లర్కుగారు రమ్మంటున్నారు" అంటూ ప్యూను వచ్చేడు.

"ఎందుకూ? —" అంటూ గుర్నాథం లేచేడు. గుర్నాంథం గుండెలు గుబ గుబలాడుతూనే వున్నాయి. ఎడమకన్ను అదురుతోంది. కాళ్లు వణుకుతున్నాయి. ఎవరో క్లర్కు తుమ్మేడు.

" 'ఛీ' అపశకునం" అనుకున్నాడు మనస్సులో. కాసేపాగి వెడదాం అనుకున్నాడు.

కానీ ఎదురుగా యమభటుడులా ప్యూను నిలబడే వున్నాడు.

తప్పక లేచేడు. కాళ్ళీడుస్తూ వెళ్లాడు.

"ఏమిటిసార్" అంటూ వినయం వొలకబోసేడు. చేతులు నలుపుకున్నాడు. బుర్ర గోక్కున్నాడు. కాలరు సరిచేసుకున్నాడు. ప్యాంటు పైకి లాక్కున్నాడు. అతగాడు ఏ పిడుగు లాంటి వార్త చెవిని వేస్తాడోనని ఎదురుచూస్తూ ప్యాంటు జేబుల్లో చేతులు దూర్చేడు.

"ఈ అప్లికేషను చెల్లదు సార్" క్లర్కు కిసుక్కున నవ్వేడు. నవ్వటానికి కారణమేమిటో గుర్నాథం బుర్రకి ఎంత ఆలోచించినా తట్టలేదు. సమయమూ సందర్భమూ లేకుండా నవ్వెలా వస్తుంది? ఏమోమరి!

"ఎందుకుసార్?" గుర్నాథం గుటకలు



మ్రింగేడు.

"ఎందుకా? ఇదివరకే రెండు లోన్లు పుచ్చుకున్నారు కదా" అంటూ విసిరించేడు క్లర్కు.

"చిత్రం ఇది మూడవదని నేను మనవి చేసుకున్నానే" అన్నాడు గుర్నాథం తన అపరాధమేమిటో అర్థంకాక!

## రతనాల గులాబి పువ్వు

మాస్కో, ( ఎ. పి. ఎన్. ) క్రెమ్లిన్ భవనంలోని రత్న సంపద మరో కొత్త ప్రదర్శన వస్తువుతో... రత్నాలతో చేయబడిన గులాబి పువ్వుతో – మరింత సంపన్నం అయింది. దానిని యిద్దరు అగసాలులు విక్టర్ నికొలియేవ్, గెన్నడి అలెగ్జాఖిన్ తయారుచేశారు. ఏమాత్రం గాలి వీచినా గులాబి పువ్వు యొక్క కాడ వూగిసలాడుతుంది. పువ్వులోని ప్రతి రేకు తళ తళ మెరుస్తుంది. దానిని చూస్తే అది నిజమైన గులాబీ పువ్వే అనే భావం కలుగుతుంది. దాని పక్కనే వున్న మొగ్గ అప్పుడే వికసించనున్నదా అనిపిస్తుంది.

ఈ పువ్వు యొక్క కాడ, దానికుండే ముళ్లు ప్లాటినమ్‌తో తయారు చేయబడ్డాయి. ఆకులూ, పూరేకులూ, 1,466 రత్నాలతో తయారు చేయబడ్డాయి. వాటన్నిటి మొత్తం బరువు 47 కేరట్‌లు.

ఈ పువ్వును తయారు చేయడమన్నది ఎంతో క్లిష్టమైన, శ్రమతో కూడిన పని అని వేరే చెప్పనక్కరలేదు. దానిని తయారు చేయడానికి ఆ అగసాలులు ప్లాటినమ్ రేకులమీద వందలాది అతి సూక్ష్మమైన బెజ్జాలు వేసి వాటిలో రత్నాలను పొదగవలసి వచ్చింది.

"రెండు లోన్ల వరకే పరిమితం. రెండూ తీరేదాకా మూడవది యివ్వరు" అన్నాడు క్లర్కు. తన నవ్వుకి కారణం చెబుతూ.

"ఎలా ?"అంటూ గుర్నాథం తెల్లముఖం వేసేడు.

"అంతే" ముఖం చిట్లించి చూచేడు క్లర్కు.

"పెళ్లికి వెళ్ళాలే–మాదగ్గరిబంధువులది" అంటూ గుటకలు మింగేడు గుర్నాథం !

"అది నాకు తెలియదు. మీ ప్రయత్నం మీరు చేసుకోండి. రూల్సు ఒప్పవు. మూడో లోను రాదు"అన్నాడు క్లర్కు మరో ఫైలు ముందేసుకుంటూ యింక వెళ్లమన్నట్లుగా చూస్తూ.

గుర్నాథం లోను క్లర్కువంక గుర్రుగా చూచేడు. గాటిదగ్గర గడ్డిని కాపలా కాచే కుక్కని చూచినట్లు. గడ్డి దానికి పనికిరాదు ! అయినా ఆ గడ్డి తినే జంతువుని అది దగ్గరికి రానివ్వదు.

గుర్నాథం సాయంత్రం లేటుగా యింటికి వెళ్ళేడు. "ఇంతాలస్యమయిందేం"అన్నది భార్య కాళ్ళకి నీళ్ళిస్తూ.

"పనివుండి" అంటూ ముక్తసరిగా సమాధానం చెప్పి ముఖం ప్రక్కకి త్రిప్పేడు భార్య కళ్ళల్లోకి చూచేధైర్యం లేక.

'లోను వచ్చిందా' అన్నది భార్య భర్త నిర్లక్ష్యానికి మండిపడుతూ.

"రూల్సు ఒప్పవు" గుర్నాథం తలవంచుకొని సమాధానం చెప్పేడు.

## రూల్సు ఒప్పుకోవు

"దేనికి ?"

"లోను యివ్వటానికి" భర్త సమాధానం.

"మరెలా ?" భార్య ప్రశ్న.

"అంతే–?"గుర్నాథం అవరోధం.

"పెళ్లికి వెళ్ళకపోతే బాగుండదు. ఎలా

### తెల్లారిన బ్రతుకు

— పంతుల లక్ష్మణమూర్తి.

"పరిచారికలతో
పట్టుబట్టలతో
పట్టపురాణిలా
భార్య ;
యౌవ్వన పొంగుతో
ఇష్ట సఖులతో
యువరాణిలా
కూతురు ;
మంత్ర్యాదులతో
సేవకులతో
చక్రవర్తిలా
తాను ;"
కల కరిగింది
తెల్లారింది
రొటీన్ గుమాస్తా
జీవితంలో తానూ!
తెల్లారిన తన బ్రతుకూ !!

గైనా డబ్బు పట్రండి."

"ఎక్కడినుంచి తేను" అసమర్థుడైన గుర్నాథం అభ్యర్థన.

"ఎలాగైనా సరే"భార్య మంకుపట్టు.

"రూల్సు ఒప్పవు"గుర్నాథం సమాధానం.

"ఎందుకు ?"

"లీవు మంజూరు చెయ్యటానికి" గుర్నాథం బ్రహ్మాస్త్రం వదిలేడు.

"పోనీ మీరు వుండండి. నేను పిల్లలూ వెడతాం" అన్నది గుర్నాథం భార్య సీతారత్నం.

"ఎలా వెడతారు ?" ఆశ్చర్యంగా చూచాడు గుర్నాథం.

"గొలుసు తాకట్టు పెట్టి డబ్బు తెండి" అన్నది సీతారత్నం స్థిర నిశ్చయంతో.

"తాకట్టు విడిపించేదెలా?"

"అప్పటి సంగతి అప్పుడు చూద్దాం"

"తీర్చవద్దూ. మోసేవాడికి తెలుస్తుంది కావడి బరువు"

"ఉహూ, బాగుండదు. అందరూ వెళ్లి మనం వెళ్లకపోతే చిన్నతనంగా వుంటుంది. అమ్మా, నాన్నా బాధపడతారు"

"అయితే"

"గొలుసు తీసుకెళ్లండి" అంటూ మెడలోని మూడు పేటల చంద్రహారం తీసి యిచ్చింది.

గుర్నాథం చేతులు వణికాయి.
కాళ్లు తడబడేయి!
పెళ్లికి వెళ్లితీరాలి !
వెళ్లకపోలేనేం ?
"కొంపలారిపోతాయా ?
"పెళ్లి ఆగిపోతుందా?"
"ప్రపంచం మునిగిపోతుందా ?"

బ్రతుకుకంటే, సాంప్రదాయం, ఆచారం, అలవాట్లు కట్టుబాట్లు గొప్పవా?

మింగమెతుకు లేకపోయినా మీసాలకి సంపెగనూనె రాయకతప్పదా ?

"అవును. సాంఘిక రూల్సు ఒప్పవు మరి. బంధువుల్లో నగుబాట్లు తప్పవు!
అయిన వారి నిష్టూరాలు తప్పవు
అందరిలో చిన్నతనం !
కొందరిలో తలవంపులు !

అప్పైనా చేసి పప్పుకూడు తినవలసిందే! పెళ్ళికి వెళ్ళాల్సిందే! బట్టలు కొనవలసిందే! ప్రజెంట్లు యివ్వవలసిందే!
అంతా మామూలే! ప్రపంచం మునగనీ,

## సినీ డైరీతో ఫోటో

మీకు కావాలా? అయితే ఈ క్రింది అడ్రసుకు రూ. 5 లు ఎం.ఓ. చేయండి. వెంటనే తెలుగు సినీ రంగానికి చెందిన అందరి అడ్రసులు వున్న పుస్తకంతోపాటు ఒక అందమైన సినీతార క్యాబినేట్ సైజు ఫోటో పంపబడును.

వై. కె. మూర్తి,
దాసరివారివీధి, విజయవాడ–2.



## దైవ దర్శనం

అసలైనదైవరహస్యాలు తెలుసుకోకుండా రోజూ దైవపూజ చేస్తే ఫలితం లేక పోగా, మానిన రోజున కీడు కలుగుతుంది. దైవాన్ని పొందిన వారెందరో వారిప్రియ శిష్యులకు చెప్పిన అనేక దైవ రహస్యాలు దైవదర్శిని పుస్తకంలో ఉన్నాయి. అవి తెలుసుకొని మీ భక్తి శ్రమలకు తగ్గ ఫలితాలతో మీ బాధల విముక్తి పొందండి. మూర్తిరచన. ధర రూ 10/. పోస్టేజ రూ 2/. దేశసేవ. పలూరు-2 అంధ్రకు వ్రాస్తే మీకో పుస్తకం వి.పి. పోస్టులో వచ్చును.


## రూల్సు ఒప్పుకోవు

ప్రళయం ముంచుకురానీ, దేశం దుస్థితిపాలు కానీ, కుటుంబం క్రుంగి పోనీ, జరగవలసింది జరిగి తీరవలసిందే!

అందుకు భిన్నంగా జరగటానికి రూల్సు ఒప్పవు!

ఆఫీసు రూల్సుకి వ్యతిరేకం సంఘంలోని రూల్సు!

ఆ రూల్సు అప్పులు చెయ్యవద్దంటుంది! ఈ రూల్సు అప్పులు చేసైనా పదుగురిలో పరువు నిలబెట్టుకొమ్మంటుంది! సాంఘిక న్యాయాన్ని పాటించమంటుంది! ఒంట్లో సత్తువ లేకున్నా, యింట నూకలు లేకున్నా ఈ పరుగు పందెంలో అందరూ పాల్గొనవలసిందే! మానుకోవటానికి వీలులేదు! అందుకు రూల్సు ఒప్పవు! గుర్నాథం శలవు మంజూరు కాక యింటనే వుండిపోయాడు! లతన్ని కట్టి పడేసే రూల్సు వేరు! గుర్నాథం భార్యని లాక్కు వెళ్ళిన రూల్సు వేరు! అవి ఆవిడ్ని ఆపలేవు! వాటినను సరించి ఆవిడ నడుచుకోవలసిందే!

రూలు రూలేమరి! అది అతిక్రమించ రానిది!


## గొప్ప తగ్గింపులు

శ్రావణమాసపు, రంజాన్, దసరా పండుగ పర్వదినాలకు బాంబే డయింగ్ వారి ఆకర్షణీయమైన కూపన్లు కూపన్లపై కొన్నిరకాల వస్త్రములకు 20% డిస్కౌంటు. ది. 14–8–75 నుండి మా షో రూంలో విక్రయించబడుచున్నవి. సదరు అవకాశమును మా అభిమానులెల్లరు ఉపయోగించుకోగలరని కోరుచున్నాము.

ఇట్లు
**బాంబే డయింగ్ షోరూం, "శ్రీ లక్ష్మి"**
**కొత్తగూడెం**
(శ్రీ లక్ష్మి క్లాత్ స్టోర్సు బిల్డింగ్‌పైన)

BAP


## హైదరాబాద్ నోట్ బుక్

( 6వ పేజీ తరువాయి )

మన్నారు. ఈ ప్రదర్శనంలో రామాయణ, మహాభారత, భాగవత కథలను వర్ణించే చిత్రాలు, శివ లీలలు, దేవీలీలలు వర్ణించే చిత్రాలు, 72 ఉన్నాయి. ప్రాచీన సంప్రదాయంలో ఆధునికులు రచించిన చిత్రాలలో పార్వతీ పుత్రుడు— వై. సుబ్రహ్మణ్యరాజు, యశోదాకృష్ణ— కె.రామచంద్రన్, వైకుంఠ నారాయణ— సుబ్రహ్మణ్యరాజు కుమారుడు వై. కృష్ణంరాజు ప్రశంసనీయమైనవి. ప్రాచీన చిత్రాలలో విరాట్ విశ్వస్వరూప, మన్మధ—పంచనారీ మొదలయినవాటి సౌందర్య సౌకుమార్యాలు వర్ణనాతీతమయినవి. శ్రీ సుబ్రహ్మణ్యరాజు తమ పూర్వులు శ్రీ తత్త్వనిధి అనే శ్రీ విద్యాగ్రంథం ఆధారంగా గీసిన అపూర్వ చిత్రావళిని ప్రత్యేకంగా చూపారు. దీనిలో నవగ్రహాలు, నక్షత్రాలు, తదధి దేవతా పురస్సరంగా చిత్రింపబడినవి. 32 విధాల గణపతులు, శివలీలలు, లలితా లీలలు, చిత్రితాలు. కామధేనువు, శ్రీ తత్త్వనిధి ఆధారంగా, మూడు కన్నులు, ఐదు చన్నుల పొదుగు, మూడు కొమ్ములు— ఉన్న విచిత్ర రూపంతో చిత్రితం. శ్రీ సుబ్రహ్మణ్యరాజు మాతృ భాష తెలుగు. "మా పూర్వులు తెలుగు దేశం నుంచి కన్నడ దేశానికి వలసపోయారు. మేము తెలుగును కాపాడుకుంటున్నాము' అన్నారు ఆయన. శ్రీ రాజు పెన్నిధిగా కాపాడుకుంటున్న ఈ చిత్రావళి నశింపకుండా ముద్రించడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయం చేయడం అవసరం.

### బ్రాహ్మణ మహాసభ

కుల విద్వేషాలకు అతీతంగా కేవలం బ్రాహ్మణ ధర్మకర్మ ప్రచారం కోసమే ఏర్పడిన బ్రాహ్మణ మహాసభ కార్యకర్తల శిబిరం ఆగస్టు 9, 10 తేదీలలో గౌళిపుర- రామాలయంలో జరిగింది. శ్రీయుతులు పద్మభూషణ శ్రీసుందేరావ్‌హార్కారే, తొయ్యేటి బాలకృష్ణమూర్తి, లక్ష్మినారాయణశర్మాజీ ముదిగొండ శివప్రసాద్, కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, డాక్టర్ వఝ్ఝారి కృష్ణమోహనరావు, తూండ్ల వెంకటకృష్ణశర్మ, ఎ. వెంకటరావు, చావలి సూర్యనారాయణ మొదలైనవారు ధర్మం, వేద ప్రాముఖ్యం, శ్రీ విద్య—ఆధునిక విజ్ఞానం మొదలైన విషయాలపై ప్రసంగించారు.

### ఉపశ్రుతి

"'ఇంగ్లీషు తండ్రి భాష. తెలుగు తల్లిభాష. సంస్కృతం అమ్మమ్మ భాష' అని, శ్రీ విశ్వనాథ వారు అంటున్నారే, తాత భాష ఏదండి?" అని అడిగారు ఆగస్టు 4న శ్రీ మండలి కృష్ణారావు, సన్మాన సభలో నా ముందు కూర్చున్న ఒక శ్రోత. నేను ఆలోచనలోపడ్డాను. ఇంతలో "తాత భాష ప్రాకృతమండీ!" అన్నది నా పక్కన కూర్చున్న ఒక విద్యార్థిని. పేరు కె. శారద. 9వ తరగతి నారాయణగూడ బాలికల ఉన్నత పాటశాల

**Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor. S. Radhakrishna**